KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :116 | బుధవారం 26 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-



# వేముల VS దుద్దిళ్ల

## అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

- "బెల్టు' తీయాలన్న ప్రశాంత్ రెడ్డి
- ఆదాయం కోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలు పెంచుతుండ్రు
- కొత్త మద్యం పాలసీ విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్
- మీరు రేషన్ షాపుల్లోనూ లిక్కర్ అమ్మిండ్రన్న మంత్రి శ్రీధర్ బాబు
- బెల్ట్ షాపులను ఎంకరేజ్ చేయబోమని క్లారిటీ
- పరిపాలన సంస్కరణలతో ఆదాయం పెంచుకుంటామని స్పష్టం

కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్?లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. 2 లో


## పార్టీ ఫిరాయింపులకు ఏడాది పూర్తి.. సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- స్పీకర్ నిర్ణయంపై కోర్టు అసంతృప్తి - అనర్హత కేసులో ఆలస్యం ఎందుకు?
- పార్టీ ఫిరాయింపులకు గడువు ఎంత? సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక ప్రశ్నలు

2 లో

# మోడీ పడగ నీడన న్యాయవ్యవస్థ



## ఢిల్లీ హైకోర్టు ముందు కూర్చోబెట్టి శిక్ష వేయాలి: సీపీఐ నారాయణ

ప్రధాని మోడీ పడగ నీడన న్యాయ వ్యవస్థ ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఆరోపించారు. డిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మ అవినీతి ఉదంతం దేశ న్యాయ వ్యవస్థకే కళంకంగా మారిందని ఆయన విమర్శించారు. ఢిల్లీ న్యాయమూర్తి అవినీతికి పరాకాష్టగా అతని ఇంటిలో వంద కోట్ల కరెన్సీ బయటపడడంతో ప్రపంచం నివ్వెర పోయిందన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రాంగణంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ వర్మ చేస్తున్నది వ్యాపారం కాకపోయినా వందల కోట్ల రూపాయలు ఇంట్లో ఉందంటే అదంతా అవినీతి సొమ్మేనని ఆరోపించారు. వ్యవహారం బయటకు వచ్చిన నాలుగు రోజుల అనంతరం ఢిల్లీ ఫైర్ డిపార్టుమెంటు అధికారులను మేనేజి చేసి అక్కడ కాలిన నోట్లు ఏమీ దొరకలేదని చెప్పిస్తున్నారని అన్నారు. కాలిన నోట్ల కట్టలు బయట పడినా తప్పుడు రిపోర్టులు ఇచ్చిన ఫైర్ డిపార్టు మెంటు అధికారులనే ఫైర్ చేయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



మోడీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి న్యాయవ్యవస్థ స్వతంత్రను కోల్పోతున్నదని ఆరోపించారు కేంద్ర ప్రభుత్వపు ఒత్తిడి న్యాయవ్యవస్థపై తీవ్రంగా పెరుగుతోందని ఆరోపించారు. ఆఖరుకు కొలీజియం కూడా మోడీ కనుసన్నల్లోకి వెళ్లినట్టు తెలుస్తోందని చెప్పారు. న్యాయవ్యవస్థతో పాటు ఆర్‌బీఐ, సీబీఐ, ఈసీ వంటి అన్నింటినీ నిర్వీర్యం చేసినట్టు తెలిపారు. అనేక కేసుల్లో ముద్దాయి అయిన జగన్ వంటి వారు బెయిల్‌పైనే ఇంత కాలం ఎలా బయట ఉంటున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తులపై చర్యలకు అవకాశం తక్కువే ఉందని, కాబట్టి ఆవసరమైతే చట్టాలను మార్పు చేసి తప్పు చేసే న్యాయమూర్తులపై కఠినంగానే వ్యవహరించాలని డిమాండు చేశారు. ప్రస్తుతం అవినీతి సొమ్ముతో అడ్డంగా దొరికిన వర్మను అలహాబాదు హైకోర్టు కూడా తమకు వద్దు అంటోందని, ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు ప్రధాన ద్వారం ముందు పెద్ద కుర్చీ వేసి పని ఇవ్వకుండానే ఖాళీగా కూర్చోబెట్టాలని, ఇదే సరైన శిక్ష అంటూ చురకలంటించారు. 2 లో

# దయచేసి మొక్కుతా.. పిల్లలతో రాజకీయాలేంటి?

## : ఎమ్మెల్యే శ్రీహరి



2 లో

తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ విద్యార్థులను ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దయచేసి మొక్కుతా.. పిల్లలతో రాజకీయాలు వద్దు. చేతనైతే మనం సేవ చేద్దాం. అంతే తప్ప పిల్లలతో రాజకీయాలేంటి?' అని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. తన నియోజకవర్గంలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై ఇవాళ శాసనసభలో బీఆర్ఎస్స భ్యులు ప్రస్తావగా శ్రీహరి స్పందించారు. ఆ ఘటన జరిగిన వెంటనే స్కూల్ వద్దకు హుటాహుటీనా వెళ్లామని విద్యార్థులను ఆసుపత్రికి తరలించామన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు రాజకీయాల కోసం విద్యార్థులతో ఫోటోలు దిగి వాటిని పత్రికల్లో వెయించి రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు

# స్పీకర్ వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి

## : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా మాట్లాడటం బాధకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసనసభలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. "సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుంది. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను . 2 లో

# సర్పంచ్ ఎన్నికలపై ప్రభుత్వానికే క్లారిటీ లేదు





2 లో

# ఢిల్లీ నుంచి ఇంకా ఫోన్ రాలేదు :రాజగోపాల్ రెడ్డి

2 లో

## నేటిమాట

"రైతు మరియు సైనికులు దేశం ప్రగతికి మూలకాలు."



- లాల్ బహదూర్ శాస్త్రి

# ఈ సమయంలో అందాల పోటీలు అవసరమా?



2 లో

రాష్ట్రంలో 480 మంది రైతులు అత్మహత్యలకు పాల్పడ్డారని, వేసవి సమయంలో నీటి ఎద్దడి నివారణపై చర్యలు చేపట్టకుండా అందాల పోటీలు నిర్వహిస్తారా? అని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్సయిజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లిని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ ద్వారా రూ.700 కోట్లా ఆదాయం వచ్చిందని, రూ.46 కోట్ల ఖర్చు చేస్తే రాద్ధాంతం చేసి రేస్ నిర్వహణ జరగకుండా చేశారని, ఇప్పుడు రూ.54 కోట్లతో మిస్ వరల్డ్ పోటీలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా ఆదాయం ఎలా వస్తుందో, కొలువులు ఎలా వస్తాయో పర్యాటక శాఖ మంత్రి వివరించాలని అన్నారు.

# టీచర్ ఉద్యోగాల భర్తీపై

## మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు కౌంటర్



2 లో

ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.

బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## మోడీ పడగ నీడన న్యాయవ్యవస్థ.. ఢిల్లీ హైకోర్టు ముందు కూర్చోబెట్టి శిక్ష వేయాలి: సీపీఐ నారాయణ

ప్రధాని మోడీ పడగ నీడన న్యాయ వ్యవస్థ ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఆరోపించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మ అవినీతి ఉదంతం దేశ న్యాయ వ్యవస్థకే కళంకంగా మారిందని ఆయన విమర్శించారు. ఢిల్లీ న్యాయమూర్తి అవినీతికి పరాకాష్టగా అతని ఇంటిలో వంద కోట్ల కరెన్సీ బయటపడడంతో ప్రపంచం నివ్వెర పోయిందన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రాంగణంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ వర్మ చేస్తున్నది వ్యాపారం కాకపోయినా వందల కోట్ల రూపాయలు ఇంట్లో ఉందంటే అదంతా అవినీతి సొమ్మేనని ఆరోపించారు. వ్యవహారం బయటకు వచ్చిన నాలుగు రోజుల అనంతరం ఢిల్లీ ఫైర్ డిపార్టుమెంటు అధికారులను మేనేజి చేసి అక్కడ కాలిన నోట్లు ఏమీ దొరకలేదని చెప్పిస్తున్నారని అన్నారు. కాలిన నోట్ల కట్టలు బయట పడినా తప్పుడు రిపోర్టులు ఇచ్చిన ఫైర్ డిపార్టు మెంటు అధికారులనే ఫైర్ చేయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మోడీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి న్యాయవ్యవస్థ స్వతంత్రను కోల్పోతున్నదని ఆరోపించారు కేంద్ర ప్రభుత్వపు ఒత్తిడి న్యాయవ్యవస్థపై తీవ్రంగా పెరుగుతోందని ఆరోపించారు. ఆఖరుకు కొలీజియం కూడా మోడీ కనుసన్నల్లోకి వెళ్లినట్టు తెలుస్తోందని చెప్పారు. న్యాయవ్యవస్థతో పాటు ఆర్‌బీఐ, సీబీఐ, ఈసీ వంటి అన్నింటినీ నిర్వీర్యం చేసినట్టు తెలిపారు. అనేక కేసుల్లో ముద్దాయి అయిన జగన్ వంటి వారు బెయిల్‌పైనే ఇంత కాలం ఎలా బయట ఉంటున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తులపై చర్యలకు అవకాశం తక్కువే ఉందని, కాబట్టి అవసరమైతే చట్టాలను మార్పు చేసి తప్పు చేసే న్యాయమూర్తులపై కఠినంగానే వ్యవహరించాలని డిమాండు చేశారు. ప్రస్తుతం అవినీతి సొమ్ముతో అడ్డంగా దొరికిన వర్మను అలహాబాదు హైకోర్టు కూడా తమకు వద్దు అంటోందని, ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు ప్రధాన ద్వారం ముందు పెద్ద కుర్చీ వేసి పని ఇవ్వకుండానే ఖాళీగా కూర్చోబెట్టాలని, ఇదే సరైన శిక్ష అంటూ చురకలంటించారు.

ఇక మోడీ ప్రభుత్వం రాజ్యాంగం అందించిన ఫెడరల్ ( సమాఖ్య ) స్ఫూర్తిని తీవ్రంగా దెబ్బ కొడుతోందని, ఇందులో భాగంగానే డీలిమిటేషన్‌ను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. ఇది దేశాన్ని దక్షిణాది, ఉత్తరాధి అని రెండుగా విభజిస్తోందన్నారు. గతంలో ఇందిరా గాంధీ ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా పాలన సాగిస్తుంటే ఎన్‌టీఆర్ దాన్ని అడ్డుకోవడం కోసం ఉద్యమించారని, దానికి వామపక్షాలు సహా ఇతర శక్తులు మద్దతుగా నిలిచాయని పేర్కొన్నారు.

డబ్బుల కోసం సమాజానికి హాని చేసే గుట్కా, పాన్ పరాక్ తదితర ప్రకటనల్లో నటిస్తున్న సినిమా హీరోల తీరు దారుణమని నారాయణ పేర్కొన్నారు. అమితాబ్, షారుక్ మొదలు తెలుగు నటులు కూడా అనేక మంది ఆ తరహా ప్రకటనల్లో నటించడాన్ని ఆక్షేపించారు. మంచి సంపాదన ఉన్నా డబ్బుల కోసం ఇటువంటి చవకబారు ప్రకటనలు ఇవ్వడం మంచిది కాదన్నారు. పాన్ మసాలాలు, గుట్కాలు కూడా ఆహార పదార్థాలే అనే ఒక తీర్పు ఆధారంగా ఆ కంపెనీల ప్రకటనల్లో నటించడం దారుణమని పేర్కొన్నారు. పాన్ మసాలాతో పాటు ఇచ్చే మరో చిన్న ప్యాకెట్ క్యాన్సర్ వంటి రోగాలకు కారణం అవుతోందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే ప్రకటనల్లో నటించి వచ్చే వందల కోట్ల సంపదను పోయినాకా కాష్టం పై వేసుకొని తగల బెట్టించుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాసుల కోసం కక్కుర్తి పడి కళామ తల్లిని అపహాస్యం చేయవద్దని హితవు పలికారు.

## స్పీకర్ వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి

### ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా మాట్లాడటం బాధకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసనసభలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. "సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుంది. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించా. రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు.

తాను మాట్లాడుతుండగా.. నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ.. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతాను. ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయి. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. నేను ఎప్పుడూ కూడా ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు' అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు.

కాగా, స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలంటే తనకు ఎనేలని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీమణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. 'మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపుల నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నది. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను.' అని చెప్పారు.

## దయచేసి మొక్కుతా.. పిల్లలతో రాజకీయాలేంటి?: ఎమ్మెల్యే శ్రీహరి

తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ విద్యార్థులను ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దయచేసి మొక్కుతా.. పిల్లలతో రాజకీయాలు వద్దు. చేతనైతే మనం సేవ చేద్దాం. అంతే తప్ప పిల్లలతో రాజకీయాలేంటి?' అని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. తన నియోజకవర్గంలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై ఇవాళ శాసనసభలో బీఆర్ఎస్స భ్యులు ప్రస్తాచగా శ్రీహరి స్పందించారు. ఆ ఘటన జరిగిన వెంటనే స్కూల్ వద్దకు హుటాహుటీనా వెళ్లామని విద్యార్థులను ఆసుపత్రికి తరలించామన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు రాజకీయాల కోసం విద్యార్థులతో ఫోటోలు దిగి వాటిని పత్రికల్లో వెయించి రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మా సొంత జేబు నుంచి ఖర్చు చేసి విద్యార్థులకు సాయం చేస్తున్నాం. విద్యార్థులకు ఏం చేయగలమో అది చేస్తున్నాం. ఈ 13 నెలల్లో నేను దాదాపు 78 పాఠశాలల్లో భోజనం చేశాను. దాదాపు 6 గురుకులాల్లో నిద్ర చేశాను. మధ్యాహ్నం పూట ఎక్కడ కార్యక్రమం చేస్తే అక్కడ పిల్లలతో భోజనం చేస్తున్నానన్నారు. కేవలం వార్తల్లో ప్రచారం కోసం బీఆర్ఎస్ విద్యార్థుల భోజనంపై రాద్ధాంతం చేస్తోందని దుయ్యబట్టారు. విద్యార్థులతో ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఎవరైతే ఏంటి అనేలా మాట్లాడించి వీడియోలు పోస్టు చేశారని మండిపడ్డారు. ఇదా మనం చేయాల్సిందని ప్రశ్నించారు.

## దుద్దిళ్ల Vs వేముల: అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్?లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు.

రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఫైర్ అయ్యారు. ఆఖరికి రేషన్షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని సెటైర్ వేశారు.

'బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరం. బెల్టు షాపులు మేం పెంచలేదు. అలాంటివి మేం ఎంకరేజ్ చెయ్యబోం. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నం. బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగ చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయి. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుంది. అడ్మినిస్ట్రేషన్ లో రీఫామ్ తెస్తాం. దీని వల్ల రెవెన్యూ పెంచుకుంటాం' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## నాకైతే ఢిల్లీ నుంచి ఇంకా ఫోన్ రాలేదు: రాజగోపాల్ రెడ్డి

మంత్రి పదవి వస్తదనే అనుకుంటున్నానంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఓ కొలిక్కి వస్తున్న వేళ.. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.

"కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలి. గతంలో భువనగిరి ఎంపీ పదవిని సమర్ధవంతంగా నిర్వహించా. నాకు హోంమంత్రి అంటే ఇష్టం. అయినా ఏ పదవి వచ్చినా సమర్ధవంతంగా నిర్వహిస్తా. ప్రజల పక్షాన నిలబడతా. ఢిల్లీలో సీరియస్ గానే కేబినెట్ పై చర్చ జరిగినట్లు ఉంది. నాకు ఇప్పటి వరకు ఢిల్లీ నుంచి అయితే ఫోన్ రాలేదు" అని అన్నారాయన.

## పార్టీ ఫిరాయింపులకు ఏడాది పూర్తి.. సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై దాఖలైన పిటిషన్‌పై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును పరిశీలించింది. విచారణలో జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ ధర్మాసనాల పూర్వపు తీర్పులు ఉన్నప్పటికీ, ఈ వ్యవహారాల్లో ఎప్పటిలోగా తేల్చాలని స్పష్టంగా చెప్పలేదన్నారు. ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ధర్మాసనం పలు ప్రశ్నలను సంధించింది. పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోవడానికి ఎంత సమయం ఉండాలి? పదవీకాలం పూర్తయ్యే వరకు వేచిచూడటమే రీజనబుల్ టైమ్ అవుతుందా? మొదటి ఫిర్యాదు నుంచి ఇప్పటి వరకు ఎంత సమయం గడిచిందని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయపరంగా నిర్ణయం తీసుకోవడానికి తగిన గడువు ఉండాలని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, "పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం చేసుకుంటున్నారా?" అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు.


పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు శేషాద్రినాయుడు, ఆర్యమా సుందరం వాదనలు వినిపించారు. తెలంగాణ అసెంబ్లీ నిబంధనల ప్రకారం, అనర్హత పిటిషన్ విచారణార్హతను ముందుగా పరిశీలించాలని, అర్హత లేకుంటే పిటిషన్‌ను డిస్మిస్ చేయాలని వారు వాదించారు. కానీ విచారణార్హత ఉంటే, స్పీకర్ నోటీసులు జారీ చేయాలని, వాటికి వారంలో సమాధానం ఇవ్వాలని నిబంధనలు చెబుతున్నాయని పేర్కొన్నారు. సుందరం తన వాదనలో, రాజ్యాంగంలోని షెడ్యూల్ 10 ప్రకారం న్యాయసమీక్ష అధికారం కోర్టులకు ఉందని గుర్తు చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై నోటీసులు ఇచ్చినా, వారు నాలుగు నెలల సమయం కోరారని తెలిపారు. ఇంగ్లాండ్‌లో స్పీకర్ రాజకీయాలకు దూరంగా ఉంటారని, కానీ భారతదేశంలో ఆ పరిస్థితి లేదని న్యాయస్థానానికి వివరించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ, మనది "వైబ్రెంట్ డెమోక్రసీ" అని వ్యాఖ్యానించింది.

సందరం సుభాష్ దేశాయ్ కేసును ఉదహరిస్తూ, ఆ కేసులో కోర్టు నిర్ణీత గడువులోగా స్పీకర్‌ను నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిందన్నారు. హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు తర్వాత షెడ్యూల్ ఖరారు చేయలేదని ధర్మాసనం ప్రశ్నించగా, లేదని ఆయన సమాధానం ఇచ్చారు. ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా, స్పీకర్ స్పందించలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయడానికి మరికొంత సమయం కావాలని కోరిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కేసును ఆలస్యం చేసేందుకు డీలే ట్యాక్టిక్స్ ఉపయోగించవద్దని గట్టిగా హెచ్చరించింది సుప్రీంకోర్టు ధర్మాసనం.

## 'దేవుళ్లని మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క'

దేవుళ్లను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేయడం ఓ లెక్క' అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు.

మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చినా మొదటి రోజే రూ 2లక్షలు చేస్తామని చేతులెత్తేశారు. దేవుళ్లను మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క

రైతులతో మిత్తిలు కట్టించి రుణాలు ఇవ్వలేదు. మొదటి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ సర్కార్ మోసం చేసింది. అన్ని వర్గాలను ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. అసెంబ్లీలో మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేసిందది.

రూ 2లక్షల రుణమాఫీ మీద రైతులు కాంగ్రెస్ నేతలను నిలదీయండి. రైతుబందు ఎగ్గొట్టింది. కరోనా కష్ట కాలంలో కూడా కేసీఆర్ రైతు బంధు అందించారు. కాంగ్రెస్ మాటలే తప్ప చేతలు లేవు. ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వడం లేదు. సర్పంచులకు, చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదు. సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా రైతుల పక్షాన నిలదీస్తాం' అని హరీష్ రావు స్పష్టం చేశారు

## టీచర్ ఉద్యోగాల భర్తీపై మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు కౌంటర్

ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.

బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

## సర్పంచ్ ఎన్నికలపై ప్రభుత్వానికే క్లారిటీ లేదు

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆఫీసర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక ఆరోపణలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం భట్‌పల్లి గ్రామంలో పర్యటించాను. ఈ సందర్భంగా గ్రామస్తులతో చాలా విషయాలు మాట్లాడాను. వారు షాకింగ్ నిజాలు చెప్పారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు ఆగమైనయ్.. సర్పంచ్‌లు లేరు, పారిశుధ్య కార్మికులకు జీతాలు లేవు.. గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు డీజిల్‌కు కూడా కష్టమైతున్నది. రోడ్లన్నీ చెత్తతో నిండిపోయినయ్.. డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిలిచి ఊరంతా దుర్వాసన వస్తుంది.. కేంద్రం, రాష్ట్రం నుండి గ్రామాలకు రావాల్సిన నిధులు ఆగిపోయినయ్.. సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ఇప్పటికీ ప్రభుత్వానికి క్లారిటీ లేదు. ముఖ్యమంత్రి గారు మీ ఇంటి దగ్గర, మీరు నివసించే ప్రాంతంలో ఇలాగే దుర్వాసన వస్తుందా? ఇలాగే చెత్త పేరుకుపోయిందా? గ్రామాల్లో పేదలు ఏమై పోయినా మీకు పట్టింపు లేదా?.. తెలంగాణలో కాంగ్రెస్ పాలన దుర్గంధభరితం' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోస్టు పెట్టారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులు నెగిటివ్‌గా, బీఆర్ఎస్ శ్రేణులు పాజిటివ్‌గా కామెంట్లు చేస్తున్నారు.

## మరోసారి సొంత పార్టీపై ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బీజేపీ లో వివాదాస్పద నేతగా పేరు ఉన్న ఎమ్మెల్యే రాజాసింగ్ గత కొద్ది రోజులుగా సొంత పార్టీపై విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ ఆయన బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో ఆయన మరోసారి సొంత పార్టీపై విమర్శలు చేశారు. బీజేపీ పార్టీలో తనపై కుట్ర చేస్తున్నారని, కొంతమంది నేతలు వెన్నుపోటు పొడుస్తున్నారని, తనను జైలుకు పంపేందుకు ప్రయత్నించారని రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై పీడి యాక్ట్ కేసులు పెట్టమని స్వయంగా బీజేపీ నేతలే చెప్పినట్లు పోలీసులు చెప్పుకొచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు.

రాష్ట్ర నూతన అధ్యక్షుడిని ఎన్నిక సమయంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా చేస్తున్న ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. ఆయన వ్యాఖ్యలతో తెలంగాణ బీజేపీ కార్యకర్తలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. రెండు రోజుల క్రితం కూడా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవి నికార్సైన నేతలకు ఇవ్వాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో రహస్యంగా సమావేశాలు అయ్యేవారికి ఇవ్వవద్దని అన్నారు. తన కోసం పనిచేసే వారికి కాకుండా.. పార్టీ, కార్యకర్తల కోసం పనిచేసే వారికి అధ్యక్ష పదవి ఇస్తే.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పిన మాటలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.


## ఈ సయమంలో అందాల పోటీలు అవసరమా?

మొదటి పేజీ తరువాయి

మిస్ యూనివర్స్, మిస్ యూనివర్స్ అవుట్ డేటెడ్ అయ్యాయిని అన్నారు. ఇదే మంత్రి, బీఆర్ఎస్ హయంలో పర్యాటక మంత్రిగా ఉన్నారని అన్నారు. అంబేద్కర్ విగ్రహనికి ఎప్రిల్ 14 నుంచి అయినా పర్యటకులు ఆహ్వానించాలని అన్నారు. అమరవీరుల జ్యోతిని పర్యాటక ప్రాంతంగా వినియోగించుకోవచ్చని అన్నారు. బీఆర్ఎస్ హయంలో రామప్పకు యూనిస్కో గుర్తింపు వచ్చిందని ఆ దిశగా కేంద్రానికి లేఖ రాసి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. పర్యాటక అభివృద్ధి చేపడుతున్నామన్న రంగనాయక సాగర్, పోచంపాడు, మల్లన్న సాగర్ కాళేశ్వరంలో భాగంగా నిర్మించినవేనని గుర్తు చేశారు. మేము ఓఆర్ఆర్ టీవోటీ పద్దతిలో 33 సంవత్సారా లీజ్ కు ఇస్తే ప్రశ్నించిన వారు, ఇప్పుడు పర్యాటక శాఖకు చెందిన భూములను 99 సంవత్సారాల లీజుకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

## కేసీఆర్‌ను కించపరచలేదు.. కించపరచను కూడా..

తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌ను తాను ఎప్పుడూ కించపరచలేదు.. ఇకపైన కూడా కించపరచను అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనంటే ఉద్యమం నుంచి గౌరవం ఉంది.. ఉద్యమాన్ని ముందుండి నడిపిన నాయకుడు అని అన్నారు. 1969లో 360 మంది చనిపోయినా తెలంగాణ రాలేదు.. బీజేపీ పాలనలో 3 రాష్ట్రాలు ఇచ్చారు.. కానీ తెలంగాణ ఇవ్వలేదు. సోనియాగాంధీ ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చింది. రాజకీయంగా దెబ్బతిన్నా సోనియాగాంధీయే తెలంగాణ ఇచ్చారు అని మంత్రి జూపల్లి అన్నారు.



మరోవైపు.. రాష్ట్రంలో బెల్టు షాపులు పెంచిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు.

చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. అంతకుముందు అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీని రద్దు చేయాలని.. ఈ ఏడాది మద్యం పాలసీ ద్వారా రూ.50వేల కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని ప్రశాంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మేనిఫెస్టోలో బెల్ట్ షాప్‌లు మూయిస్తామని చెప్పారని.. మరి రూ.12వేల కోట్ల అదనపు ఆదాయాన్ని ఎలా సమకూరుస్తారని ప్రశ్నించారు. దీనికి జూజల్లి స్పందిస్తూ అసలు రాష్ట్రంలో ఎక్సైజ్ ఆదాయం పెంచింది ఎవరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి ప్రభుత్వం దిగిపోయే సమయంలోనూ రూ.39,000 కోట్లకు ఆదాయాన్ని పెంచారని.. దాని మీద తాము కేవలం రూ.4వేల కోట్లు మాత్రమే పెంచామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క శాతం కూడా టాక్స్ పెంచలేదన్నారు.

# గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తాం

## టిపిసిసి మాజీ సెక్రెటరీ బిల్లా సుధీర్‌రెడ్డి



రాయపర్తి, 25 మార్చి (క్రాంతిన్యూస్): గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తాం అని టిపిసిసి మాజీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని తెట్టె కుంట తండా గ్రామంలో దుర్గమ్మ ఉత్సవాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు గ్రామస్తుల ఆహ్వానంతో పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ తో కలిసి హాజరయ్యారు. తండా వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఏ సమస్యలు ఉన్న నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, ఆలయ అభివృద్ధికి, గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయకులు బాలాజీ, నరసింహ, రాజా తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో గంజాయి పట్టివేత



ఉప్పల్, 25 మార్చి (క్రాంతిన్యూస్): ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ విలేజ్ మర్రిగూడ ప్రాంతంలో పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మర్రిగూడ అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులకు కనిపించాడు.అనుమానించిన పోలీసులు అతన్ని పట్టుకోవాలని చూడగా గంజాయి ప్యాకెట్‌ను పడేసి పారిపోవడం జరిగింది. పోలీసులు వెంటనే వెంబడించి కుషాయిగూడ ప్రాంతం లో పట్టుకొని, విచారించగా, అది గంజాయి అని గుర్తించి, దాదాపు 200 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు.

# ఎంపీ వద్దిరాజు చొరవతో తెరుచుకున్న ఖమ్మంలోని రైల్వే గేట్

## హర్షం వ్యక్తం చేసిన గాంధీ చౌక్ వ్యాపారస్తులు,స్థానికులు,ప్రయాణీకులు







ఖమ్మం, 25 మార్చి (క్రాంతిన్యూస్): కొన్ని నెలలుగా మూసివేయబడిన ఖమ్మంలోని రైల్వే మధ్య గేట్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. దీనిని మంగళవారం తెరవడంతో పాదాచారులు, వాహనాల రాకపోకలు తిరిగి మొదలయ్యాయి. దీంతో, గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారస్తులు, స్థానికులు, ప్రయాణీకులు హర్షం ప్రకటించారు. ఖమ్మం రైల్వే స్టేషన్ లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు కొనసాగుతుండడంతో ఈగేట్‌ను మూసివేశారు.

ఈ కారణంగా గత 4 నెలలుగా గాంధీ చౌక్, కమాన్ బజార్,వాటి పరిసరాలలో వ్యాపారాలు బాగా దెబ్బతిన్నాయి. గేట్ మూసివేత వల్ల తమకు ఎదురవుతున్న కష్టాలు, నష్టాల గురించి వ్యాపారస్తులు, స్థానికులు ఎం.పీ రవిచంద్రను కలిసి వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా దీని గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం,రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేయడం తెలిసిందే. అలాగే, ఎం.పీ రవిచంద్ర మధ్య గేట్ తొలగించినట్టయితే, అదే చోట బ్రిడ్జి లేదా అండర్ పాస్ వంటి ప్రత్యామ్నాయ మార్గాల సాధ్యాసాధ్యలను పరిశీలించాల్సిందిగా మంత్రిని కోరగా, ఆయన వెంటనే అధికారులకు తగు చర్యల కోసం ఆదేశాలిచ్చారు.బ్రిడ్జి లేదా అండర్ పాస్ నిర్మాణం పనులు మొదలయ్యే వరకు మూసివేయబడిన గేట్ ను తెరిపించాల్సిందిగా ఎం.పీ వద్దిరాజు విజ్ఞప్తి పట్ల మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశానుసారం మంగళవారం గేట్ తెరవడంతో రాకపోకల పునరుద్ధరణ జరిగింది దీంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ పరిసర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు, స్థానికులు, ప్రయాణీకులు తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎం.పీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు అండగా SRR ఫౌండేషన్



రాయపర్తి , 25 మార్చి (క్రాంతిన్యూస్): మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెర ప్రమీల ఇటీవల అనారోగ్యం తో మరణించింది. మండల కేంద్రం లో కసరబోయిన సాయమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించింది. మహబూబ్ నగర్ గ్రామం మాజీ సర్పంచ్ ఉండటి సురేష్ భార్య ఇటీవల అనారోగ్యం తో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నది.ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాల కు రూ 3000 చొప్పున కొంత మందికి 50 కిలోల బియ్యం, నూనె డబ్బాను కొంత మందికి సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో SRR ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపిటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, యాదగిరి, వశపాక కుమారస్వామి, చిన్న యాకయ్య, గజవెల్లి రాజు, పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి,కోలా సంపత్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్, 25 మార్చి (క్రాంతిన్యూస్),ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్ కి చెందిన గడ్డం ముక్తేశ్ పదవి విరమణ కార్యక్రమం డాక్టర్ హెూమి జె బాబా కన్వెన్షన్ సెంటర్ ECIL లో జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని గడ్డం ముక్తేశ్ ను సన్మానించారు. ఈ సందర్భగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ NFC నందు ఆయన చేసిన సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు. పదవి విరమణ అనంతరం ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో BRS నాయకులు నీమూరీ మహేష్ గౌడ్, రహీం ,రాజిరెడ్డి, రమేష్, జై, ప్రసాద్, శ్రీ శైలం, అనిల్, సంపత్, చిన్న, బాలాజీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

## -టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్



ఆత్మకూరు 25 మార్చి (క్రాంతిన్యూస్): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కంది బండ నీరుకుళ్ళ గ్రామంలో హర్షం అశోక్ స్వగృహంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీపి కబురుగా శుభవార్త చెప్పింది. స్వయం ఉపాధిపథకం, సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ పథకంద్వారా దరఖాస్తులు ప్రారంభించింది. రాజీవ్ యువవికాసం కింద అర్హులైనవారికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనుంది. ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలకు చెందినవారు ఈ స్కీం కోసం ఆన్లైన్ ద్వారా మార్చి 17 నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన వారికి 60% నుంచి 80% శాతంసబ్సిడీ వర్తిస్తుందని టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగయువత ను, పట్టించుకున్న దాఖలాలు లేవు ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వలేదు నోటిఫికేషన్ ఇచ్చిన పేపర్ లీకేజీలు అందుకే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపారనినిరుద్యోగభృతి ఇస్తా అని మోసంచేసిందని, ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం ఇచ్చినమాట ప్రకారం అధికారంలోకివచ్చిన ఒకసంవత్సరం లోయాభై అయిదు వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగ చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకాన్ని. ఎస్ సి,ఎస్ టి,బిసి మైనార్టీ యువతకు. ఆరువేల కోట్లతో ఐదులక్షల మంది యువతకు స్వయంఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చి నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితి నీ మెరుగుపరిచడానికి. పథకాన్ని తీసుకురావడం జరిగింది. నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోగలరని అర్షం అశోక్ తెలియజేశారు.

# విద్యార్థులకు పునాది నుండే సంస్కృతి నేర్పాలి

## విద్యార్థులు అంటే బానిసలు కాదు

## భావితరాలకు బాటలు

## పోషక ఆహారం, శుభ్రత పరిశుభ్రత మీద అవగాహన




కేసముద్రం, 25 మార్చి (క్రాంతిన్యూస్):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ ఎండి మొహమ్మద్దీన్ ఆదేశాల మేరకు యుపిఎస్ అమీనాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోషక ఆహారం, శుభ్రత పరిశుభ్రత, అవగాహనతోపాటు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్, పెన్ను, పెన్సిల్, రేజర్,రబ్బర్ ఎన్‌హెచ్ఆర్‌సిఅండ్ డబ్ల్యు ఈ వో కేసముద్రం మండల ప్రెసిడెంట్ సోమారపు శ్రీరాములు, జన్ను శ్రీనివాస్, కాసు సతీష్ టీం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ కుమ్మరి సంపత్, విలాసారం త్రివిక్రమ్ కోశాధికారి,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ కొండపాక దేవి హాజరయ్యారు. బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే చదువుతోపాటు ఆటలు, శిక్షణా, క్రమశిక్షణ అవలంబిస్తూ ఉపాధ్యాయులు నేర్పినటువంటి పాఠాలను శ్రద్ధతో నేర్చుకుంటూ సమాజంలో జరుగుతున్నటువంటి చెడును దూరం చేసే విధంగా, దేశ అభివృద్ధి కోసం తల్లిదండ్రులు పిల్లలపై కన్నటువంటి కలలను నిజం చేసే విధంగా చదువులు సాధించి గొప్ప స్థానంలో నిలబడి చూపించాలని అన్నారు.విద్యార్థినీ విద్యార్థులకు శుభ్రత పరిశుభ్రత పై అవగాహన తిమ్మంపేట ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ప్రత్యూష వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారికి కేసముద్రం మండల ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ ఓ సోమరపు శ్రీరాములు వారికి శాలువాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర,జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు భోజనాలు అందించినారు. ఇట్టి కార్యక్రమంలో అమీనాపురం యుపిఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, హన్మకొండ జిల్లా ప్రెసిడెంట్ వి. గోవర్ధన్. రాజేష్, జాయింట్ సెక్రెటరీ దొమ్మటి రవీందర్, మహిళా విభాగం దేవి నుండీ కొడపాక దేవి, మెరి,అమరావతి,సరిత, అంజనీ దేవి, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం యాకమ్మ, ఆశ మహేశ్వరి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి

## -కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం, 25 మార్చి (క్రాంతిన్యూస్): పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, నూతనంగా నిర్మించిన ప్రహరీగోడ ను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని,ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో ఈ లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన కంప్యూటర్లు, హెడ్ సెట్ లను అందిస్తామని, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐ.డి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు.మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు.సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి.అర్జున్, లైబ్రరీయన్ లు కె.రవిబాబు, బి.బాబు రావు, క్లర్క్ విజయ్ భాస్కర్, పాఠకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆశా వర్కర్ల యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




ఖమ్మం, 25 మార్చి (క్రాంతిన్యూస్): సోమవారం రోజు ప్రశాంతంగా హైదరాబాద్లో నిరసన ర్యాలీ చేస్తున్న ఆశా వర్కర్ల ను అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లో నిర్బంధించారు.పోలీసులు అరెస్టులు చేసే సందర్భంగా ఆశా వర్కర్ల కు కొంతమంది కి గాయాలు అయ్యాయి.పోలీసులు అక్రమ అరెస్టులకు ఖండిస్తూ ఖమ్మం జడ్పీ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆశా వర్కర్స్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగటానికి వెళ్ళిన ఆశా వర్కర్లను రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు చేసి హైదరాబాద్లో ఆశా వర్కర్లు అని చూడకుండా కొట్టి అరెస్టు చేయాటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రశ్నించే వారిని చూస్తే బయపడుతున్నారు. పోలీసులతో అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైన ప్రభుత్వం ఆశా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని 18000 ఫిక్స్ వేతనం అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలని డిమాండ్.ఈకార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ జిల్లా నాయకులు ఝాన్సీ, రమ్య, విజయ నిర్మల, వెంకటరామమ్మ, శశిరేఖ, పద్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా క్రికెట్ స్టేడియం..

## టీటీడీ నుంచి నిధులు, ఆ ప్రాంతానికి మహర్దశ

**-ఏపీలో మరో కొత్త క్రికెట్ గ్రౌండ్**

**-టీటీడీ నుంచి రూ.కోటి ఇచ్చారు**

**-టీటీడీ ఛైర్మన్‌కు శాప్ ఛైర్మన్ థ్యాంక్స్**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పోర్ట్స్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా క్రీడా మైదానాలు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రౌండ్‌లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో తిరుపతి స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన క్రికెట్ స్టేడియంను శాప్ స్వాధీనం చేసుకుని క్రీడాకారులకు అనువుగా తీర్చిదిద్దనుంది. శ్రీశ్రీనివాస క్రీడా సముదాయానికి అనుసంధానంగా కొత్త క్రికెట్ స్టేడియం, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులోకి రానున్నాయి. అయితే ఈ మేరకు టీటీడీ శుభవార్త చెప్పింది.

తిరుపతిలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి రూ.కోటి కేటాయించినందుకు టీటీడీకి శాప్ ఛైర్మన్ రవినాయుడు ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యులకు శాప్ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా క్రీడాభివృద్ధికి టీటీడీ సహకారం అందిస్తోందని.. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి సహకరించాలని టీటీడీ ఛైర్మన్‌కు రవినాయుడు గతంలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రూ.కోటి కేటాయించిన టీటీడీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంతకుముందు తిరుపతిలో క్రికెట్ ఆడేందుకు ఎస్వీయూ తారకరామ మైదానం మాత్రమే ఉండేది. ఇప్పుడు శాప్ ఆధ్వర్యంలో స్టేడియం ప్రజలకు అందుబాటులోకి రానుంది. దీని కోసం శాప్ ఛైర్మన్ రవి నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. తిరుపతి స్మార్ట్‌సిటీ నిధులతో గొల్లవానిగుంటలో నిర్మించిన క్రికెట్ స్టేడియంను శాప్ ఆధీనంలోకి తీసుకురావడానికి కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్యను ఒప్పించారు. ఇటీవల ఈ అంశాలపై చర్చించారు.

ప్రస్తుతం 65 మంది కూర్చునే పెవిలియన్, 315 మంది కూర్చునే విధంగా గ్యాలరీ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.6 కోట్లలో రూ.4.5 కోట్ల పనులు పూర్తయ్యాయి. గొల్లవానిగుంటలో సమీకృత క్రీడా సముదాయం నిర్మాణం కోసం అదనంగా రూ.2 కోట్ల ప్రతిపాదన సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. శాప్‌నకు సంబంధించిన స్టేడియం ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్న ఆలోచనతో శాప్ ఛైర్మన్ రవి నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీని ద్వారా తిరుపతిలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ మేరకు టీటీడీ రూ.కోటి కేటాయించింది.

# తిరుమలలో బోటింగ్‌పై వివాదం..

**-తీవ్ర అభ్యంతరాలు, అసలు సంగతి తెలిసి!**

**-తిరుమలలో బోటింగ్ అంశంపై వివాదం**

**-పాపవినాశనంలో ట్రయల్ రన్ నిర్వహణ**

**-క్లారిటీ ఇచ్చిన జిల్లా అటవీశాఖ అధికారి**



తిరుమలలో బోటింగ్ కోసం ట్రయల్ రన్ అంటూ ప్రచారం జరిగింది. తిరుమలలోని పాపవినాశనంలో బోటింగ్ ట్రయల్ రన్ చేపట్టారని.. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారనే చర్చ జరిగింది. కుమారధార, పసుపుధార నుంచి నీళ్లు మొత్తం పాపవినాశనంలోకి వస్తుంది.. ఆ ప్రాంతంలో టీటీడీకి చెందిన పాపవినాశనం తీర్థం, గంగాదేవి ఆలయం ఉంది. అయితే అక్కడ బోటింగ్ నిర్వహించడం ఏంటని.. తిరుమల పుణ్యక్షేత్రాన్ని ఇలా పర్యాటక కేంద్రంగా మార్చే ప్రయత్నాలు సరికాదని భక్తుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో అధికారులు స్పందించారు.. బోటింగ్ అంశంలో క్లారిటీ ఇచ్చారు.

తిరుమలలోని పాపవానాశనం డ్యామ్లో బోటింగ్ అంశంపై జిల్లా అటవీశాఖ అధికారి పి వివేక్ స్పష్టత ఇచ్చారు. 'మంగళవారం ఉదయం పాపవినాశనం డ్యామ్ చుట్టూ పడవలతో తనిఖీలు జరిగాయి. శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్, శేషాచలం బయోస్ఫేర్ రిజర్వ్ లోని పాపవినాశనం డ్యామ్ లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయడానికి ఈ పడవలను ఉపయోగించాము.. తనిఖీలకు వినియోగించిన సంబంధిత పడవలను ఇప్పటికే వెనక్కు తీసుకురావడం జరిగింది' అని వివేక్ తెలిపారు.

తిరుమలలో భక్తుల దాహార్తిని తీర్చే పాపవినాశనం డ్యాంలో ఐదుగురు వ్యక్తులు కయాక్ బోట్లలో తిరిగిన వ్యవహారం చర్చనీయాంశమైంది. తిరుమలలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా పాపవినాశనం డ్యాంలో బోటింగ్ ఏర్పాటు చేసేందుకు ట్రయల్ రన్, సర్వే నిర్వహించినట్లు ప్రచారం జరిగింది. భక్తుల తాగునీటిలో బోటింగ్ చేయడం ఏంటనే విమర్శలు వచ్చాయి. 'బాలపల్లె, చిట్వేల్ అటవీ ప్రాంతం వరకు బయోస్పియర్ సరిహద్దులున్నందున రక్షణకు ఈ ప్రదేశం కీలకమవుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బయోస్పియర్ రిజర్వు పరిధిలో ఎకోటూరిజం అభివృద్ధికున్న అవకాశాలను పరిశీలిస్తున్నాము. తిరుమల వంటి పుణ్యక్షేత్రం పరిధిలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేముందు అందరి అభిప్రాయాలు తీసుకుంటామని.. సమ్మతి లభిస్తేనే ముందుకెళతాము' అంటున్నారు అధికారులు.

'తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 30వ తేదీన ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుతో కలిసి టీటీడీ ఈవో జె శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారని చెప్పారు. ఈ ఆగమ ప్రక్రియ లో నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు' అని టీటీడీ ప్రకటనలో తెలిపింది.

# ఏపీ, సిస్కో కీలక ఒప్పందం..

**మధ్యలో ఊహించని వ్యక్తి..**

**మండిపడుతున్న తెలుగు తమ్ముళ్లు!**



తెలుగుదేశం నేతలపై గతంలో సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన ఇప్పాల రవీంద్రారెడ్డి వ్యవహారం ఏపీలో ప్రస్తుతం మరోసారి చర్చనీయాంశమైంది. సిస్కో కంపెనీలో టెరిటరీ అకౌంట్ మేనేజర్‌గా ఉన్న ఇప్పాల రవీంద్రారెడ్డి, మంగళవారం మంత్రి నారా లోకేష్‌ను కలవడం వివాదాస్పదమైంది. దీనిపై టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. గతంలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన రవీంద్రారెడ్డిని.. నారా లోకేష్‌ను కలవడానికి ఎలా అనుమతిస్తారంటూ తెలుగుతమ్ముళ్లు సోషల్ మీడియాలో మండిపడుతున్నారు. గతంలో అతను చేసిన పోస్టులను కూడా బయటపెడుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సిస్కో సంస్థల మధ్య మంగళవారం ఉదయం ఒక ఒప్పందం జరిగింది. మంత్రి నారా లోకోష్ సమక్షంలో ఈ ఎంవోయూ కుదిరింది. అయితే ఈ కార్యక్రమానికి సిస్కో టెరిటరీ అకౌంట్ మేనేజర్ హోదాలో ఇప్పాల రవీంద్రారెడ్డి హాజరయ్యారు. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. రవీంద్రారెడ్డి గతంలో పెట్టిన పోస్టులను వారు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. నారా లోకేష్‌ను కలిసేందుకు అతనికి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో నారా లోకేష్ ఓఎస్డీ సిస్కోకు ఒక లేఖ రాశారు. ఆ లేఖలో రవీంద్రారెడ్డి తమ నాయకులపై పెట్టిన పోస్టుల గురించి ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏపీ ప్రభుత్వంతో సిస్కో చేపట్టే ప్రాజెక్టుల్లో రవీంద్రారెడ్డిని పక్కన పెట్టాలని నారా లోకేష్ ఓఎస్డీ క్షోరారు. తాము రాసిన లేఖకు వెంటనే జవాబు ఇవ్వాలన్నారు.

మరోవైపు ఏపీలో ఉన్నత, వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్ డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఐటి సంస్థ సిస్కోతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను సిస్కో అందించనుంది. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధిపై సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ ఒప్పందం లక్ష్యమని మంత్రి నారా లోకోష్ ట్వీట్ చేశారు.



# శ్రీశైల మల్లన్న క్షేత్రంలో

## ఈ నెల 27 నుంచి ఉగాది మహోత్సవాలు..

శ్రీశైలం : శక్తిపీఠం, జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఈ నెల 27 నుంచి ఉగాది మహోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఈ నెల 31 వరకు ఐదురోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి. ఉగాది వేడుకలకు కర్నాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఇప్పటికే పాదయాత్ర ద్వారా భక్తులు క్షేత్రానికి చేరుకున్నారు. వారి కోసం దేవస్థానం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.

**రోజుకో అలంకారంలో అమ్మవారు**

ఈ నెల 27న భ్రమరాంబ అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో, 28న మహాదుర్గగా భక్తులకు దర్శనమిస్తారు. 29న క్షేత్రంలో మహాసరస్వతి అలంకరణలో కటాక్షించనుండగా.. ప్రభోత్సవం, నందివాహనసేవ, వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు జరుగనున్నాయి. 30న అమ్మవారి రమావాణిసేవిత రాజరాజేశ్వరిగా కటాక్షిస్తారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం ఉంటుంది. అలాగే, రథోత్సవం నిర్వహిస్తారు. 31న అమ్మవారు నిజరూప దర్శనం అంటే.. భ్రమరాంబాదేవిగా దర్శనమిస్తారు. పూర్ణాహుతి, అశ్వవాహనసేవ జరుగుతుంది.

**భక్తులకు చలువపందిళ్లు..**

ఉగాది ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. టోల్‌గేట్ వద్ద బసవవనం, సిబ్బంది వసతి గృహాల వద్దనున్న బాలగణేశవనం, పాతాళగంగ మార్గంలో శివదీక్షా శిబిరాలు, ఆలయ పురష్కరిణి వద్ద పర్వతవనం, దక్షిణమాడవీధిలోని రుద్రాక్షవనం, శివాజీవనం, మల్లమ్మకన్నీరు మొదలైనచోట్ల భక్తుల కోసం చలువ పందిళ్లు వేయించింది. కాలిబాట మార్గంలో వెంకటాపురం, నాగలూటి, దామర్లగుంట, పెద్దచెరువు, కైలాసద్వారం వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఉగాది మహోత్సవాల కోసం 1.36లక్షల నీటిని సరఫరా చేయనున్నది.



# పాస్టర్ ప్రవీణ్ పగడాలది ప్రమాదమా.. హత్యా? ఏపీలో దుమారం



క్రైస్తవ మత ప్రచారకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపుతోంది. రాజమండ్రి దివాన్ చెరువు – కొంతమూరు జాతీయ రహదారిపై ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పక్కనే బైక్ ఉండటంతో బైక్ ప్రమాదంలో ప్రవీణ్ పగడాల చనిపోయినట్లు తొలుత భావించారు. అయితే ప్రవీణ్ పగడాల శరీరంపై గాయాలు కనిపించాయంటూ.. ఆయన అనుచరులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల.. రాజమండ్రికి ఎందుకు వెళ్లారనేదీ తెలియడం లేదు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి బైక్ మీద వెళ్తున్నారంటూ కొన్ని వార్తలు వస్తున్నాయి.

బైక్ మీద వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఢీకొట్టి, దాడి చేసి ఉంటారంటూ ప్రవీణ్ పగడాల సన్నిహితులు, అనుచరులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్ పగడాల ఒంటిపై గాయాలు ఉండటంతో సమగ్ర విచారణ జరపాలని స్నేహితులు, అనుచరులు, కొంతమంది పాస్టర్లు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై దర్యాప్తు జరుపుతున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఘటనాస్థలికి వరకూ మొత్తం సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. మరోవైపు పాస్టర్ ప్రవీణ్ మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై వస్తున్న అనుమానాలపై విచారణ చేయాలని టీడీపీ నేత, మహాసేన రాజేష్ సైతం డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అయితే ప్రవీణ్ పగడాల బైక్ మీద తిరిగే పరిస్థితి ఉండదని మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ చెప్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలని హర్ష కుమార్ డిమాండ్ చేశారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...
బుధవారం 26 మార్చి 2025

# వ్యవసాయ యాంత్రికరణ పథకం-మహిళ రైతులకు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు






ఇనుగుర్తి, 25 మార్చి (క్రాంతిన్యూస్): మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణ పథకం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్) 2024-2025 సంవత్సరానికి సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి. మహేందర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. మహేందర్ మాట్లాడుతూ ఇనుగుర్తి మండలంలోని గ్రామాల మహిళ రైతులకు సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్( స్వామ్) పథకం ద్వారా 2024-2025 సంవత్సరానికి సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కొరకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ దరఖాస్తు చేయు మహిళా రైతులు వారి పేరు మీద భూమి పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ తో 27.3.2025 గురువారం వరకు రైతు వేదిక ఇనుగుర్తి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఈ సబ్సిడీలో దరఖాస్తు చేయు మహిళ రైతులలో సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందని, 50% సబ్సిడీ మీద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సబ్సిడీలో 1,పవర్ స్ప్రేయర్లు 2, బ్యాటరీ స్ప్రేయర్లు 3, ట్రాక్టర్ రోటవేటర్స్ 4, ట్రాక్టర్ తో నడిచే పనిముట్లు కల్టివేటర్లు, డిస్క్ హారో, ఎం. బి. ప్లవ్, మొదలగునవి సబ్సిడీలో అందజేస్తామని తెలిపారు.


# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్




వరంగల్, 25 మార్చి (క్రాంతిన్యూస్): వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గోనెల రవీందర్ ని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు సోమీడి శ్రీనివాస్, కోశాధికారి సిర్ల రవీందర్, నవీన్ తదితరులు వీరిని అసోసియేషన్ జిల్లా భవనంలో కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

# స్పెషల్ డ్రైవ్ సమయంలో సలహా బహుమతి పొందిన హెల్మెట్

కుత్బుల్లాపూర్,25 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ట్రాఫిక్ జాయింట్ కమిషనర్, సైబరాబాద్ యొక్క సూచనల ప్రకారం, పాదచారుల నడక మార్గాలను అడ్డుకునే వాహనాలపై దృష్టి సారించే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది, సూరారం ఎక్స్ రోడ్ వద్ద కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ ప్రక్రియలో, 67 పెండింగ్ చలాన్లతో ద్విచక్ర వాహనం కనుగొనబడింది, వీటిలో ఇవి ఉన్నాయి. హెల్మెట్ లేకుండా- 51 కేసులు, ట్రిపుల్ రైడింగ్-5 కేసులు, రాంగ్ సైడ్ డ్రైవింగ్-10 కేసులు పాదచారుల నడకదారికి అడ్డంకి కారణమవుతుంది-1 కేసువీటిలో, 51 చలాన్లు క్లియర్ చేయబడ్డాయి, రైడర్ తరచుగా హెల్మెట్ లేకుండా స్వారీ చేస్తున్నందున, ఒక హెల్మెట్ రైడర్‌కు బహుమతిగా ఇవ్వబడింది. అదనంగా, రైడర్ సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులపై సలహా ఇచ్చారు.



# కొమ్మాల జాతర ఆదాయం 49,11,096 రూపాయలు



గీసుకొండ, 25 మార్చి (క్రాంతిన్యూస్): రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఎంతో వైభవంగా జరిగింది. ఈ జాతర యొక్క హుండీలను మంగళవారం రోజున లెక్కించడం జరిగింది. జాతరలో నిర్వహించిన వివిధ రకాల టెండర్ల ద్వారా హుండీల ద్వారా జాతర ఆదాయం మొత్తం 49,11,096 రూపాయలు రావడం జరిగిందని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు తెలపడం జరిగింది. దేవాదాయ కమిషన్ కార్యాలయం నుండి డి. అనిల్ కుమార్ పర్యవేక్షణలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబాద్ ఆధ్వర్యంలో హుండీల ఆదాయం లెక్కించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు సాయిలి ప్రభాకర్, విరాటి రవీందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కడారి రాజు, దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీనివాసచార్యులు, అర్చకులు రామాచార్యులు, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్ ను కలిసి వినతి పత్రం



కుత్బుల్లాపూర్, 25 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్‌కార్యాలయ ముందు గల డబల్ బెడ్ రూమ్ 3,5,8 బ్లాక్ల నందు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదేశాలతో ఎంపీ లాడ్స్ నిధులతో పంపు సెట్ల తో కూడిన 3 బోర్లు కలెక్టర్, నుండి శాంక్షన్ రావడం జరిగింది కావున మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ ని కలిసి కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని దయచేసి వెంటనే వర్క్ ఆర్డర్ ఇచ్చి బోర్లు వేయించ గలరని కమిషనర్ ని కోరడం జరిగింది గత ఫిబ్రవరి 17 న కాలనీ వాసులు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డిని కలిసి మంచినీటి సమస్య తీవ్రత గురించి తెలియజేయడం జరిగింది ఈ యొక్క సమస్య వెంటనే ఎంపీ ఈటల రాజేందర్, ద్రుష్టికి తీసుకవెళితే ఎంపీ మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో ఎన్ని చోట్ల డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఉన్నాయి ఎక్కడెక్కడ నీళ్లు ఇతర సమస్యలు ఉన్నాయో సమాచారం సేకరించమని సహాయకులను ఆదేశించడం జరిగింది గండి మైసమ్మలో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నందు బోర్లు మంజూరు చేయించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు గణేష్, నాగమణి, మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు



కుత్బుల్లాపూర్, 25 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోనిశ్రీ కాళికాదేవి ఆలయ పంచమ వార్షికోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా కనుల పండుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ విశ్వకర్మ ఏకదండగి మఠం యాదగిరి పీఠం వారసులు శ్రీ కుమారస్వామి వచ్చి జ్యోతి ప్రజ్వలన వెలిగించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులు కార్పొరేటర్లు కోలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ,సురేష్ రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ శ్రీ కాళికాదేవి ఆలయ పంచమ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోష కరం విశ్వకర్మ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వార్షికోత్సవానికి వచ్చేసిన నాయకులకు, బంధు మిత్రులకు కలనివాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వార్షికోత్సవంలో హెూమాలు, గణపతి పూజ,అమ్మవారికి పల్లకి సేవ, అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. శ్రీ విశ్వకర్మ ఏకదండగి మఠం యాదగిరి పీఠం వారసులు శ్రీ కుమారస్వామి కి విశ్వకర్మ కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ బంధుమిత్రులు కమిటీ సభ్యులు, నాయకులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రతిజ్ఞ

## ఆరు హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు
## పాలకుల వైఫల్యంపై భాజపా గట్టి పోరు
## బి.జె.పి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం, 25 మార్చి (క్రాంతిన్యూస్): ప్రజా సంక్షేమాన్ని తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతుందని జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ, ప్రభుత్వ విధానాలను ప్రజల సమక్షంలో లోతుగా విశ్లేషించారు. జిల్లా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ, పాలకులు వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు మేలు చేయడమే తమ ధ్యేయంగా, భాజపా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను వినిపిస్తుందని అన్నారు.

**ప్రజా సమస్యలే మా ప్రధాన ఏజెండా,** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై సరైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని,నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు.


ప్రతి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత వహించాలి. అవి అమలు కాకపోతే, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడతాం అని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భా.జ.పా పార్టీ గడపగడపకు వెళ్లి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు.

**ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం.** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదని భా.జ.పా నేతలు విమర్శిస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం కేవలం కొంతమందికే ఆ మాఫీని వర్తింపజేసిందని తెలిపారు. మొత్తం మూడు లక్షల మందికి రుణమాఫీ కావాల్సి ఉండగా, కేవలం రెండు లక్షల మందికే మాఫీ చేయడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా భాజపా పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు.

**పాలకుల నిర్లక్ష్యంపై విమర్శలు.** జిల్లాలో ప్రజా సమస్యలు పక్కనపెట్టి, ముగ్గురు మంత్రులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కలహాలలో కాలక్షేపం చేస్తున్నారని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. కాంగ్రెస్ ,బీ.ఆర్.ఎస్ మధ్య పరస్పర ఆరోపణలు పెరిగిపోతున్నాయని, కానీ వీటి వల్ల ప్రజలకు ఎలాంటి మేలుకలుగలేదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కానీ పాలకులు ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టారని ఆరోపించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే భాజపా లక్ష్యం.** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు భాజపా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకుంటుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో భా.జ.పా ప్రజలతో మమేకమై, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తామని, భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ముమ్మరం చేస్తామని కోటేశ్వరరావు తెలిపారు.

# నవోదయ ఎంట్రన్స్ ఫలితాలలో న్యూ హరీష్ అకాడమీ విద్యార్థుల ప్రభంజనం





తొర్రుర్,25 మార్చి (క్రాంతిన్యూస్): స్థానిక తొర్రుర్ పట్టణ కేంద్రంలోని న్యూ హరీష్ అకాడమీ ఆధ్వర్యంలో సమతా డిగ్రీ కళాశాల ఆవరణలో నవోదయ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న విద్యార్థిని, విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులు సీటు పొందారని కోచింగ్ నిర్వాహకులు తండా హరీష్ తెలిపారు. ఈ నవోదయ ఎంట్రెన్స్ లో పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన గొడిశాల జోన, చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు స్ఫూర్తి, ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన కందగట్ల విశ్వాంక్ భద్ర సీటు సాధించారు. ఈ సందర్భంగా కోచింగ్ నిర్వాహకులు తండా హరీష్ అధ్యాపకులు జీవన్, అశోక్ అఖిల్, అలీ లు విద్యార్థులను అభినందించారు.


# ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్





ఖమ్మం,25 మార్చి (క్రాంతిన్యూస్): పోలీస్ కాన్ఫరెన్స్ హలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలోపోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్,పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు,విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు నిభందనలకు విరుద్ధంగా నిర్వహించే అక్రమ రవాణాలను పూర్తిగా కట్టడి చేయాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలలో భాగంగా నిర్వహించే రోడ్డు విస్తరణ పనులు తదితర కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు,శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులతో సమన్వయ సహకారం అందించాలని అన్నారు. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకొలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. కీలకమైన కేసుల్లో కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని, అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా తీవ్రమైన నేరాలు, పోక్సో, ఎస్సీ ,ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న ఎఫ్.ఎస్.ఎల్ రిపోర్ట్స్, పోస్టుమార్టం రిపోర్ట్స్, నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలి. నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.సమావేశంలో అడిషనల్ డీ.సీ.పీ ఆడ్మీన్ నరేష్ కుమార్,ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి సాయి రిత్విక్, ఏ.సీ.పీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, వేంకటేశ్, సాంబరాజు, రవి, సర్వర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 27నజిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక.



మహబూబాబాద్, 25 మార్చి (క్రాంతిన్యూస్): తెలంగాణా రాష్ట్రంలో చరిత్ర సృష్టించనున్న మానుకోట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎలక్షన్.జిల్లా వ్యాప్తంగా పోటా - పోటీ ఇరువర్గాలు ప్రచారంలిరాష్ట్ర వ్యాప్తంగా అధ్యక్ష పదవి పై సర్వత్ర ఆసక్తిలిమహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక తేది:27-03-2025 గురువారం ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఎలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఫోటోగ్రాఫర్లు తెలిపారు.ఈ ఎన్నికకు ప్రతి ఫోటోగ్రాఫర్ సభ్యుడు ఐడి కార్డు లేదా మీరు డబ్బులు కట్టిన రసీదు తీసుకొని రాగలరని,సభ్యులకు భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి రేసులో తోట సుభాష్ - నీలం రమేష్ తమ బృందంతో నామినేషన్ దాఖలు చేశారు.ఇరువురికి ఎన్నికల కమిటీ గుర్తులు నియమించింది.తోట సుభాష్ గుర్తు ఏనుగు బొమ్మ - నీలం రమేష్ గుర్తు ఇల్లు బొమ్మ,ఈ ఇరువురు మహబూబాబాద్ జిల్లాలో అందరికీ సుపరిచితులే, మహబూబాబాద్ జిల్లాలో గురువారం నాడు సాలార్ తండా సమీపంలో గల సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గల నూతన భవనంలో జరుగు ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సంబంధించి గౌరవ ముఖ్య అతిథులు ఎలక్షన్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్,ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి సారాధ్యంలో ఎలక్షన్ ఆఫీసర్స్ గా దేశబోయిన రామ్మూర్తి,కల్లూరి నాగేంద్ర చారి,కొలిపాక పుల్లారావు,యం డి నాసర్,పిట్టల చంద్రశేఖర్,ఎలక్షన్స్ నిర్వహించనున్నారు. అనంతరం తేది: 27-03-2025 గురువారం సాయంత్రం 05:00 అదే రోజు ఓట్లు లెక్కింపు తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మహబూబాబాద్ జిల్లా అంటే ఒక వెన్నుముక రాష్ట్రానికి అటువంటి మహబూబాబాద్ జిల్లాలో అత్యంత రసవత్తరంగా ప్రచారం కొనసాగుతున్న మహబూబాబాద్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక విజయం ఎవరిని వివరించెనుందో వేచి చూడాల్సిందే..!

# న్యాయవాదులపై జరిగే దాడులు - న్యాయవ్యవస్థపై జరిగే దాడులే బిబార్ అసోసియేషన్ తొర్రూర్



తొర్రుర్, 25 మార్చి (క్రాంతిన్యూస్): సోమవారం రోజున హైదరాబాద్ లో కేసు ఎందుకు వాదిస్తున్నావని ఒక దుండగుడు ఇజ్రాయిల్ అను న్యాయవాది హత్య న్యాయవ్యవస్థకే తీవ్రమయిన అపాయమని ఇలాంటి సంఘటనల వల్ల సమాజం ఎటువైపు వెలుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని, ఈ పరిణామాలు సామాన్య ప్రజల్లో అభద్రతా భావం పెంచేవిదంగా, న్యాయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా ఉంటుందని అందుకు రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరిగే ఇటువంటి సంఘటనలే నిదర్శనమని బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం పేర్కొన్నారు...న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులపై నిత్యం జరుగుతున్న దాడులు అమానవీయమని, భాద్యులైన ముద్దాయిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను మా న్యాయవాదులు ఉపేక్షించేది లేదని, దేశంలో ఏ వర్గం నుండి ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యతతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వల్లపు మధుసూదన్, ముకుందారావు, పొడకంటి యాకంబరం, రఘురామ్ రెడ్డి, వల్లపు అయిలోని,బానోత్ లాలు, దరావత్ నగేష్, జెల్ల భాస్కర్, బాషిపంగు వెంకటేశ్వర్లు,యాకేందర్, నర్కుటి గోపాల్,గంపల ప్రవీణ్, జె. వెంకటేశ్వర్లు, సంకినేని సురేష్ తదితరులు పాల్గొని ప్లేకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు..

## వేసవిలో రోజంతా రిఫ్రెష్‌గా, యాక్టివ్‌గా ఉండాలంటే..

## ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!

హెల్త్ న్యూస్,25 మార్చి(క్రాంతిన్యూస్): వేసవిలో ఒకవైపు వేడి, చెమట కారణంగా




చికాకుగా ఉంటుంది. ఏపని చేయాలన్నా విసుగ్గా ఉంటుంది. ఇక చర్మం చెమట పట్టి జిడ్డుగా మారుతుంది. దీంతో మొటిమలు, వేడి కారణంగా చర్మం పొడిబారడం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతూ ఉంటాయి. హాట్ హాట్ సమ్మర్‌లో ఈ సమస్యలను తరిమికొట్టి.. రిఫ్రెష్‌గా ఉండాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.?

రోజుకు రెండుసార్లు స్నానం చేయండి..

వేసవిలో రోజుకు రెండుసార్లు కచ్చితంగా స్నానం చేయాలి. చాలామంది ఎండవేడి కారణంగా.. చల్లటి నీళ్లతో స్నానం చేస్తూ ఉంటారు. దీని కారణంగా చర్మం నిర్జీవంగా మారుతుంది. గోరు వెచ్చని నీటితో స్నానం చేసి.. చివర్లో రెండు మగ్గులు చల్లని నీరు పోసుకోండి. శరీర వేడి తగ్గడమే కాదు.. చాలాసేపు రిఫ్రెష్‌గా అనిపిస్తుంది.

సరిపడా నీళ్లు తాగండి..

ఈ కాలంలో చర్మం రిఫ్రెష్‌గా, శరీరం యాక్టివ్‌గా ఉండాలన్నా సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం, ఎండ వేడి కారణంగా నీరు చమట రూపంలో బయటకు వెళ్తుంది. దీని కారణంగా డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. దీంతో చర్మం నిర్జీవంగా మారతుంది. మీ రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాలి. జ్యూస్, కొబ్బరి నీళ్లు , మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను తీసుకుంటే మంచిది.

మాయిశ్చరైజర్ మర్చిపోవద్దు..

ఈ సీజన్‌లో చలి లేదు, చర్మం పగిలే సమస్య ఉండదని మాయిశ్చరైజర్ అప్లై చేయడం మానేస్తూ ఉంటారు. వేసవిలోను మాయిశ్చరైజర్ అప్లై చేయాలి. మాయిశ్చరైజర్ చర్మంలో తేమను లాక్ చేస్తుంది. స్నానం చేసిన తర్వాత.. మాయిశ్చరైజర్ కచ్చితంగా అప్లై చేసుకోండి.

సన్‌స్క్రీన్ అప్లై చేయండి..

ఏ సీజన్‌లో అయినా బయటికి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి. ఎందుకంటే ఇది ఎండ నుంచి మన చర్మాన్ని కాపాడుతుంది. మరిముఖ్యంగా వేసవిలో దీన్ని అప్లై చేయడం అసలు మర్చిపోవద్దు. కాబట్టి బయటికి అడుగుపెట్టే ముందు కచ్చితంగా సన్‌స్క్రీన్ రాసుకోవాలిబయటికి వెళ్లడానికి కనీసం 20 నిమిషాల ముందే సన్‌స్క్రీన్ అప్లై చేసుకోవాలి.

జుట్టు వదలొద్దు..

ఈ సీజన్‌లో చెమట కారణంగా.. జుట్టు జిడ్డుగా మారుతుంది. చాలా మంది స్టైల్ కోసం.. జుట్టు లూజ్‌గా వదిలేస్తూ ఉంటారు. దీనివల్ల గడ్డిలా డ్రైగా మారడమే కాదు.. మెడ మీద చెమట పడుతుంది. పోనీటెయిల్, జట, ముడి పెట్టుకుంటే మీకు కంఫర్ట్‌గా ఉంటుంది.?

ఈ ఆహారం తీసుకోండి..

వేసవి కాలంలోనూ చర్మాన్ని తాజాగా మార్చుకోవడానికి, మెరిపించుకోవడానికి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. దీంతో మచ్చలేని మెరిసే చర్మం సొంతమవుతుంది.

ఇలాంటి దుస్తులు ప్రిఫర్ చేయండి..

ఈ సీజన్‌లో స్టైల్ కంటే సౌకర్యానికి ప్రాధాన్యమివ్వండి. వదులుగా, మెత్తగా ఉన్న దుస్తులు శరీరానికి హాయిగా ఉంటాయి. లైట్ కలర్ దుస్తులు ఇంకా కంఫర్ట్‌గా ఉంటారు. దీంతో శరీరమూ చల్లబడుతుంది.?

## శరీరంలో చెడు కొవ్వును తగ్గించుకునే మార్గాలు

హెల్త్ న్యూస్,25 మార్చి (క్రాంతిన్యూస్): శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండెపోటు దగ్గర్నుంచి ఎన్నో అనారోగ్య రుగ్మతలు చుట్టుముడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకుంటున్నారా.. ఐతే ఈ ఆహారాలు తినవచ్చు.అధిక కొలెస్ట్రాల్ శరీరానికి చాలా సమస్యాత్మకం. జామపండులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి LDL కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.దానిమ్మలోని



పాలీఫెనాల్స్ LDL కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.నారింజ కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.అరటిపండ్లలోని పొటాషియం కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది.పుచ్చకాయలోని లైకోపీన్ LDL కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది.

## రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి మీ ఆహారంలో

## తప్పనిసరిగా చేర్చుకోవాల్సిన ఆహారాలు

హెల్త్ న్యూస్,25 మార్చి (క్రాంతిన్యూస్): ఋతువులు మారుతున్న వేళ, మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఉత్తమ ఆకృతిలో ఉండటానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. మీ రోజువారీ భోజనంలో బాదం, కాలానుగుణ పండ్లు, కూరగాయలు వంటి సహజ ఆహారాలను చేర్చుకోవడం వల్ల మీ శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడే ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. సీజనల్ ఫ్లూ, అనారోగ్యాల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడే నాలుగు శక్తివంతమైన రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలు గురించి చూస్తే.,



బాదం: బాదం కేవలం రుచికరమైనది మాత్రమే కాదు. అవి రోగనిరోధక పనితీరుకు కీలకమైన విటమిన్ E, జింక్, ఫోలేట్, ఇనుముతో సహా 15 ముఖ్యమైన పోషకాల సహజ మూలం. ప్రతిరోజూ కొన్ని బాదంలను తినడం లేదా వాటిని మీ అల్పాహారంలో చేర్చడం వల్ల పోషకాహార పరంగా శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. సహజంగా కరకరలాడే, రుచికరమైన, బహుముఖ ప్రజ్ఞ కలిగిన బాదం ఎప్పుడైనా ఆస్వాదించడానికి అనుకూలమైన చిరుతిండి. వాస్తవానికి, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) కూడా క్రమం తప్పకుండా బాదం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని పేర్కొంది. మీ ఆహారంలో బాదంను చేర్చుకోవడం ఆరోగ్యంగా ఉండటానికి సరళమైన కానీ ప్రభావవంతమైన మార్గం!

సిట్రస్ పండ్లు: నారింజ, నిమ్మ, బత్తాయి, ద్రాక్షపండు వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకం-ఇన్ఫెక్షన్ల నుండి శరీరం యొక్క రక్షణకు ఇవి తోడ్పడతాయి. ఈ పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల విటమిన్ సి తీసుకోవడం పెరుగుతుంది, మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది.

వెల్లుల్లి: వెల్లుల్లికి ఔషధ వినియోగంలో సుదీర్ఘ చరిత్ర ఉంది, దీనిలో అల్లిసిన్ అనే సహజ సమ్మేళనం కారణంగా యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. మీ భోజనంలో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల రుచిని జోడించడమే కాకుండా సూక్ష్మజీవులతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. రుచి- ఆరోగ్యం కోసం కూరలు, సూప్‌లు, వేపుళ్ళు మరియు సాస్‌లకు మెత్తగా తరిగిన వెల్లుల్లిని జోడించండి.


ఆకుకూరలు: పాలకూర, మునగకాయ ఆకులు, తోటకూర ఆకులు, పుదీనా, ఇతర ఆకుకూరలు రోగనిరోధకతలో కీలక పాత్ర పోషిస్తున్న విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఈ ఆకుకూరలలో విటమిన్లు ఏ, సి, ఫోలేట్ ఉంటాయి, ఇవి ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మీ ఆహారంలో పోషకమైన మరియు రుచికరమైన తోడ్పాటు కోసం కూరలు, గ్రేవీలు, పప్పులు, సలాడ్‌లకు జోడించడం ద్వారా వివిధ రకాల ఆకుకూరలను మీ భోజనంలో చేర్చండి.

## చియా గింజలు ఎందుకు తినాలో తెలుసా?

హెల్త్ న్యూస్,25 మార్చి (క్రాంతిన్యూస్): చియా గింజలు. చియా గింజలను తీసుకుంటుంటే అధిక బరువును వదిలించుకోవడంలో ఎంతో ప్రయోజనకరంగా వుంటాయి. చియా గింజల వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.చియా విత్తనాలలో వున్న యాంటీఆక్సిడెంట్లు మానసిక ఒత్తిడిని తగ్గించి అనేక వ్యాధులను దరిచేరనీయవు. చియా గింజల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉండటం వల్ల



వీటిని తింటుంటే ఆకలిగా అనిపించదు.బరువు తగ్గడానికి మంచినీటిలో 25 గ్రాముల చియా విత్తనాలను తీసుకోవాలి.టైప్ 2 డయాబెటిస్ వున్నవారు చియా విత్తనాలు తింటుంటే మేలు చేస్తాయి. చియా గింజల్లో ఒమేగా 3 ఉంటుంది, ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. చియాలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది.చియా విత్తనాల్లోని మెగ్నీషియం కార్టిసాల్ హార్మోన్ స్థాయిని తగ్గించి బీపిని అదుపులో వుంచుతుంది.చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండటం వల్ల మనిషి త్వరగా అలసిపోడు.చియా విత్తనాల్లో కాల్షియం, జింక్, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఉన్నందున దంత వ్యాధులను అడ్డుకుంటాయి.చియా గింజలు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు వున్నందువల్ల ఇవి తీసుకునేవారిలో ఎముకలు దృఢంగా ఉంటాయి.



# క్రీడలు





## ‘విడాకులు మాత్రమే కావాలి.. నేనేమీ బికారిని కాదు.. ఆ దెయ్యం డబ్బు నాకొద్దు’



స్పోర్ట్స్ న్యూస్,25 మార్చి (క్రాంతిన్యూస్ ): ‘నాకు విడాకులు మాత్రమే కావాలి.. అతడి నుంచి ఒక్క పైసా కూడా అవసరం లేదు” అంటూ భారత బాక్సర్, ప్రపంచ చాంపియన్ స్వీటీ బూరా తీవ్ర భావోద్వేగానికి గురైంది. భర్త దీపక్ హుడా తో వీలైనంత త్వరగా వైవాహిక బంధం తెంచుకోవాలని మాత్రమే భావిస్తున్నట్లు తెలిపింది. కాగా స్వీటీతో పాటు దీపక్ కూడా దేశానికి ప్రాతినిథ్యం వహించిన ప్రముఖ కబడ్డీ ఆటగాడు.

అంతేకాదు.. 2019- 2022 వరకు భారత కబడ్డీ జట్టు కెప్టెన్‌గానూ ఉన్నాడు. ప్రొ కబడ్డీ లీగ్‌లోనూ తెలుగు టైటాన్స్, పుణేరి పల్టన్, పట్నా పైరేట్స్ తదితర జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. మరోవైపు.. స్వీటీ బూరా 81 కిలోల విభాగంలో 2023లో ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకం సాధించింది.

అదనపు కట్నం కోసం

ఇక దీపక్‌తో పాటు స్వీటీ కూడా అర్జున అవార్డు గ్రహీత కావడం విశేషం. ఈ క్రీడా జంట 2022లో వివాహం చేసుకున్నారు. అయితే, భర్తతో పాటు అత్తింటి వారు తనను అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని స్వీటీ బూరా ఇటీవలే పోలీసులకు ఫిర్యాదు చేసింది. వాళ్లు కోరినట్లుగా గతంలోనే విలాసవంతమైన కారు ఇచ్చినా.. ఇంకా డబ్బు కావాలంటూ తనను హింసిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది.

ఈ క్రమంలో ఫిబ్రవరి 25న దీపక్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, ఇందుకు సంబంధించి పోలీసులు నోటీసులు ఇచ్చినా దీపక్ కుటుంబం నుంచి ఎలాంటి స్పందనా రాలేదని హిస్సార్ పోలీసులు జాతీయ మీడియాకు తెలిపారు.

ఈ నేపథ్యంలో తన భర్తలో మార్పు రావడం కష్టమని భావించిన స్వీటీ బూరా విడాకుల కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో ఇటీవల పోలీస్ స్టేషన్‌లో స్వీటీ- దీపక్‌లు తమ మద్దతుదారులతో కలిసి సెటిల్‌మెంట్ కోసం రాగా.. కోపోద్రిక్తురాలైన స్వీటీ భర్తపై దాడి చేసింది.

పోలీస్ స్టేషన్‌లోనే అతడిపై పిడిగుద్దులు కురిపించింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో కొంతమంది స్వీటీ సహనం నశించినందు వల్లే ఇలా చేసిందని కొంతమంది మద్దతునివ్వగా.. భరణం కోసం డిమాండ్ చేస్తోందంటూ మరికొంత మంది ఆరోపించారు. అయితే, స్వీటీ మాత్రం వీటిని కొట్టిపారేసింది. మీడియాతో మాట్లాడుతూ.. “నాకు విడాకులు కావాలి. అతడి నుంచి ఎలాంటి భరణం అక్కర్లేదు.

నేనేమీ బికారిని కాదు.. ఆ దెయ్యం డబ్బు నాకొద్దు

నా వస్తువులు నాకు తిరిగి ఇచ్చేస్తే చాలు. ఈ సమస్యకు శాంతియుతమైన పరిష్కారం లభించాలని మాత్రమే కోరుకుంటున్నా. హింసకు, అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్తడమే నేను చేసిన తప్పు అనుకుంటా.

విడాకుల కోసం నేను కోర్టులో పిటిషన్ వేశాను. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు సమర్పించా. ఆ వ్యక్తి విడాకులు వద్దంటూ నాపై ఒత్తిడి తెస్తున్నాడు. అయినా ఆ దెయ్యం డబ్బులు నాకెందుకు? నేనేమీ బికారిని కాదు. నాకు న్యాయం మాత్రమే కావాలి. ఇంకేమీ వద్దు” అంటూ స్వీటీ బూరా తీవ్ర భావోద్వేగానికి లోనైంది.

## అస్సలు జీర్ణించుకోలేకపోయా.. అయినా భాయ్‌కు అంతా తెలుసు: సిరాజ్

స్పోర్ట్స్ న్యూస్,25 మార్చి (క్రాంతిన్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025లో కొత్త ఫ్రాంఛైజీ తరఫున ఆడబోతున్నాడు టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్. దాదాపు ఏడేళ్ల పాటు రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకి ఆడిన ఈ హైదరాబాదీని.. మెగా వేలానికి ముందు ఆ



ఫ్రాంఛైజీ వదిలేసింది. ఈ క్రమంలో రూ. 12.25 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సిరాజ్‌ను కొనుగోలు చేసింది.

బౌలర్ల కెప్టెన్

ఇక ఐపీఎల్-2025లో తమ తొలి మ్యాచ్‌లో భాగంగా గుజరాత్ మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో ‘బోరియా సీజన్ సిక్స్’తో ముచ్చటించిన సిరాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. “శుబ్‌మన్ గిల్ బౌలర్ల కెప్టెన్. గొప్ప సారథి.బౌలర్లు ఏది అడిగినా.. కాదనడు. వాళ్లకు కావాల్సిన సదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తాడు. స్వేచ్ఛనిస్తాడు. మా ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఉంది. నేను, రిషభ్ పంత్, శుబ్‌మన్, అక్షర్ పటేల్.. కలిసి తరచుగా డిన్నర్లకు వెళ్తూ ఉంటాం. గిల్, నేను ఒకేసారి టెస్టుల్లో అడుగుపెట్టాము. అందుకే మా బంధం ఇంతగా బలపడి ఉంటుంది” అని గిల్‌తో తనకున్న స్నేహం గురించి చెప్పుకొచ్చాడు.

ఆయనొక లెజెండ్

ఇక గుజరాత్ కోచ్ ఆశిష్ నెహ్రా గురించి మాట్లాడుతూ.. “ఆయనొక లెజెండ్. నెహ్రా భాయ్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా. ముఖ్యంగా క్లిష్ట పరిస్థితుల్లోనూ సంయమనం కోల్పోకుండా ఎలా ఉండాలో ఆయనను చూసే తెలుసుకున్నా. గతంలో షమీ భాయ్ ఈ ఫ్రాంఛైజీకి ఆడాడు.

నేను కూడా తనలా అద్భుతంగా ఆడి వికెట్లు తీయడం మీద మాత్రమే దృష్టి పెట్టాను. జట్టు విజయాల కోసం నా శాయశక్తులా కృషి చేస్తా” అని సిరాజ్ పేర్కొన్నాడు. ఇక ఈ సందర్భంగా చాంపియన్స్ ట్రోఫీ-2025 జట్టులో చోటు దక్కకపోవడం గురించి ప్రస్తావన రాగా.. ఈ హైదరాబాదీ పేసర్ హుందాగా స్పందించాడు.

అస్సలు జీర్ణించుకోలేకపోయా..

“జట్టు గురించి ప్రకటన రాగానే తొలుత ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోయాను. ఐసీసీ ఈవెంట్ ఆడే జట్టులో నాకు చోటు లేదే అని బాధపడ్డాను. అయితే, జట్టు ప్రయోజనాల గురించే రోహిత్ భాయ్ ఆలోచిస్తాడని నాకు తెలుసు.

దుబాయ్‌లో పేసర్లకు పెద్దగా పని ఉండదని భాయ్‌కు తెలుసు. ఆయన ఎంతో అనుభవజ్ఞుడైన కెప్టెన్. అక్కడి పిచ్‌లు స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటాయని ఆయనకు తెలుసు. అందుకే నన్ను పక్కనపెట్టాలని వాళ్లు నిర్ణయించుకున్నారు” అని సిరాజ్ పేర్కొన్నాడు.

విశ్రాంతి దొరికింది

ఏదేమైనా దేశం కోసం ఆడేటప్పుడు ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం మరింతగా పెరుగుతుందని.. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో ఆడాలని ప్రతి ఒక్క క్రికెటర్ కోరుకుంటాడని సిరాజ్ అన్నాడు. ఇక చాంపియన్స్‌ట్రోఫీ జట్టులో లేనందు వల్ల తనకు చాలాకాలం పాటు విశ్రాంతి లభించిందని.. ఆ సమయాన్ని ఫిట్‌నెస్ మెరుగుపరచుకునేందుకు ఉపయోగించుకున్నానని తెలిపాడు.

కాగా పాకిస్తాన్ చాంపియన్స్ ట్రోఫీ-2025కి ఆతిథ్యం ఇవ్వగా.. టీమిండియా మాత్రం తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడింది. ఇక ఈ మెగా వన్డే టోర్నమెంట్లో గ్రూప్ దశలో బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్‌లను ఓడించిన రోహిత్ సేన.. సెమీస్‌లో ఆస్ట్రేలియాపై గెలిచింది. ఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి ట్రోఫీని ముద్దాడింది.

ఇక సిరాజ్ చివరగా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్ ఆడాడు. తదుపరి జూన్‌లో ఇంగ్లండ్ టూర్‌కు వెళ్లే జట్టుకు అతడు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఇక మళ్లీ పరిమిత ఓవర్ల జట్టులో తిరిగి స్థానం సంపాదించాలంటే సిరాజ్ మియా.. ఐపీఎల్-2025లో సత్తా చాటాల్సి ఉంటుంది.

## పంజాబ్‌తో మ్యాచ్.. పోరాడి ఓడిన గుజరాత్ టైటాన్స్





స్పోర్ట్స్ న్యూస్,25 మార్చి(క్రాంతిన్యూస్ ): ఐపీఎల్-2025లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. ఈ మెగా ఈవెంట్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన హై స్కోరింగ్ థ్రిల్లర్‌లో 11 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. 244 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టీమ్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 232 పరుగులు చేసింది.

గుజరాత్ బ్యాటర్లలో సాయిసుదర్శన్(74), జోస్ బట్లర్(54) రూథర్ ఫర్డ్(46) పోరాడినప్పటకి తమ జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. కెప్టెన్ శుబ్‌మన్ గిల్(33) తన వంతు ప్రయత్నం చేశాడు. కానీ కొండంత లక్ష్యాన్ని కరిగించలేకపోయారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ రెండు, జానెసన్, మాక్స్‌వెల్ తలా వికెట్ సాధించారు.

శ్రేయస్ అయ్యర్ విధ్వంసం..

అంతకుముందు బ్యాటింగ్ చేసిన బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. పంజాబ్ బ్యాటర్లలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్( 42 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్స్‌లతో 97) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

అయ్యర్‌తో పాటు శశాంక్ సింగ్(16 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44), ప్రియాన్ష్ ఆర్య(47) మెరుపులు మెరిపించారు. గుజరాత్ బౌలర్లలో సాయికిషోర్ మూడు వికెట్లు పడగొట్టగా.. రషీద్ ఖాన్, రబాడ తలా వికెట్ సాధించారు. శ్రేయస్ అయ్యర్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# 'బ్యూటీ' భామ నీలఖికి యంగ్ సెన్సేషన్ అవార్డు



బ్యూటీ' అనే చిత్రంతో నీలఖి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, 'హలో వరల్డ్' ఫేమ్ వర్ధన్ దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య హీరోగా, నీలఖి హీరోయిన్‌గా నటించారు.

నీలఖి తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టకముందే ఒడిశాలో తన ప్రతిభను చాటుకున్నారు. ఒడిశాలోని ప్రముఖ ఛానెల్ తరంగ్ టీవీ నిర్వహించిన 'తరంగ్ సినీ ఉత్సవ్' కార్యక్రమంలో 'యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ – డెబ్యూ ఫీమేల్' విభాగంలో నీలఖి అవార్డును గెలుచుకున్నారు. తెలుగు ప్రేక్షకులను కూడా తన నటనతో ఆకట్టుకుంటారని 'బ్యూటీ' టీమ్ గట్టి విశ్వాసంతో ఉంది.

ఇప్పటికే విడుదలైన 'బ్యూటీ' సినిమా పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె నటనలో భావోద్వేగాలను అద్భుతంగా పండించారని టీమ్ గతంలోనే వెల్లడించింది. 'బ్యూటీ' చిత్రంతో నీలఖి తెలుగు సినిమా పరిశ్రమలోకి ఘనంగా అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా త్వరలో థియేటర్లలో విడుదల కానుంది.

వానరా సెల్యులాయిడ్ బ్యానర్‌పై మారుతి టీమ్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పిస్తోన్న ఈ చిత్రానికి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం అంతా తనదే



అదృష్టం తలుపుతట్టడం ఆలస్యమైతే అయిందిగానీ... ఆ అమ్మడి స్పీడ్ ఇప్పుడు మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కి నెట్టేస్తోంది. ఆ స్పీడ్ చూస్తోంటే... త్వరలోనే టాప్ చైర్ ఎక్కేలా కనిపిస్తోంది. ఆ బ్యూటీ ఎవరో భాగ్యశ్రీ బోర్సే. కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది భాగ్యశ్రీ బోర్సే . నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా..ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా తనదే అనేస్తోంది

మిస్టర్ బచ్చన్' తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిందీ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే నటన పరంగా, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసింది. సినిమా ఫ్లాప్ గా నిలిచినప్పటికి ఈ భామ క్రేజ్ మాత్రం తగ్గేలేదు. ఓ సినిమా అలా సెట్స్ పైకి వెళ్లగానే.. మరో క్రేజీ ప్రాజెక్ట్కు సైన్ చేస్తోంది. ఇంకా చెప్పాలంటే రాబోయే సినిమాలన్నీ ఈ భామవే. అంతే కాదు స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపోతుంది. ప్రజెంట్ దుల్కర్ సల్మాన్ తో 'కాంత' మూవీ చేస్తోంది. విజయ్ దేవరకొండతో 'కింగ్ డమ్' చేస్తోంది. దీనితో పాటు రామ్ పోతినేనితో రొమాన్స్ చేయనుంది. అయితే ఈ మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. 'కింగ్ డమ్' మేలో రిలీజ్ అవుతోంది. ఇక రామ్ తో చేస్తున్న మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. త్వరలోనే షూటింగ్ కంప్లీట్ చేసుకోనుంది. ఈ సినిమా ఈ ఏడాది సెకండాఫ్ లో రిలీజ్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. దుల్కర్ తో చేస్తున్న 'కాంత' మూవీ ఇయర్ ఎండింగ్ లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఏడాదిలో మూడు సినిమాలు రిలీజ్ లో పెట్టిందీ చిన్నది. ఇందులో ఏ సినిమాకైనా హిట్ టాక్ వస్తే... బ్యూటీ దూకుడు నెక్స్ట్ లెవల్లో ఉండనుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి వరుస ఫ్లాపులు వచ్చినప్పటికి కూడా కెరీర్ లో చేతినిండా అవకాశాలను దక్కించుకుంటూ ఆశ్చర్య పరుస్తోంది అమ్మడు. మరీ ఈ బ్యూటీ ఎలాంటి విజయాలను అందుకుంటుందో చూడాలంటే మరికొంత కాలంగా ఆగాల్సిందే.

# ఆ మాట అడిగినందుకు నాకు పొగరు.. ఎన్నో సినిమాలు కోల్పోయా..



కేజీఎఫ్ తో పాన్ ఇండియా స్టార్ అయిపోయాడు యష్ . అభిమానులు ఈయనను వెండితెరపై చూసి మూడేళ్లవుతోంది. ప్రస్తుతం యష్.. టాక్సిక్: ఎ ఫేరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది రిలీజ్ కానుంది. అటు బాలీవుడ్‌లో రామాయణ సినిమాలో రావణుడిగా నటిస్తున్నాడు. తాజాగా ఇతడు బెంగళూరులో జరిగిన మనడ కదలు సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు హాజరయ్యాడు. యోగరాజ్ భట్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ మార్చి 28న విడుదల కానుంది.

తలపొగరు అనుకున్నారు

ట్రైలర్ రిలీజ్ అనంతరం యష్ మాట్లాడుతూ.. సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కొత్తలో అందరూ నాకు పొగరు అనుకునేవారు. ఎందుకంటే దర్శకులను నేను స్క్రిప్ట్ కాపీ అడిగేవాడిని. కథ నచ్చకపోతే, దానిపై నాకు నమ్మకం కుదరకపోతే సినిమా ఎలా చేయగలను? ముందు దాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకున్నాక సినిమా మొదలుపెడదాం అనుకునేవాడిని. అది కొందరికి నచ్చేది కాదు దీనివల్ల చాలా సినిమాలు కోల్పోయాను. అయితే మొగ్గిన మనసు సినిమా నిర్మాత నన్ను బలంగా నమ్మాడు. ఆయన వల్ల చివరి నిమిషంలో ఆ సినిమాలో జాయిన్ అయ్యాను.

# 'దేవా' స్ట్రీమింగ్ డేట్.. ఓటీటీలోకి ఎప్పుడంటే?

బుట్టబొమ్మ పూజా హెగ్డేకి టైమ్ అస్సలు కలిసి రావడం లేదు. రెండు మూడేళ్ల ముందు వరకు తెలుగు, తమిళంలో వరస సినిమాలు చేసింది. ఆచార్య, రాధేశ్యామ్, బీస్ట్ లాంటి వరస డిజాస్టర్స్ దెబ్బకు పూర్తిగా సౌత్ కి దూరమైపోయింది.

హిందీలో ప్రయత్నిస్తే ఒకటి రెండు ఛాన్సులు వచ్చాయి గానీ ఆయా చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర ఘోరమైన డిజాస్టర్స్ గా మిగిలాయి. ఈ ఏడాది జనవరి 31న రిలీజైన 'దేవా' సినిమాపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది గానీ ఇదేమో ఫ్లాప్ అయింది. ఇప్పుడు ఈ మూవీనే ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయింది.

2013లో మలయాళంలో 'ముంబై పోలీస్' పేరుతో ఓ సినిమా వచ్చింది. అప్పట్లో కాస్త కొత్తగా అనిపించడంతో హిట్ అయింది. దీన్ని తెలుగులో 'హంట్' పేరుతో సుధీర్ బాబు రీమేక్ చేశాడు. కానీ ఫ్లాప్ అయింది. దీన్నే మళ్లీ హిందీలో షాహిద్ కపూర్ హీరోగా 'దేవా' పేరుతో తీస్తే ఇక్కడ కూడా డిజాస్టర్ అయింది.

ఇప్పుడు 'దేవా' సినిమా ఓటీటీలోకి రానుంది. మార్చి 28 నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య థియేటర్లలో ఫ్లాప్ అయిన 'ఎమర్జెన్సీ' లాంటి మూవీస్ ఓటీటీలో హిట్ అవుతున్నాయి. మరి 'దేవా' కూడా అలా ఏమైనా ట్రెండింగ్ అవుతుందేమో చూడాలి?



# బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు షిఫ్ట్ అవుతోన్న మరో స్టార్!



ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ బాలీవుడ్‌ను వీడుతున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటుడు కూడా టాలీవుడ్‌కు షిఫ్ట్ కావాలనుందని ఆసక్తికర కామెంట్స్ చేశారు. బాలీవుడ్ నటుడు సన్నీదేవోల్ , తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'జాట్'. తాజాగా ఈ చిత్ర బృందం గురించి మాట్లాడుతూ సన్నీ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

"బాలీవుడ్ నిర్మాతలు టాలీవుడ్ వాళ్లని చూసి ఎన్నో విషయాలు నేర్చుకోవాలి. దక్షిణాదిలో నటీనటులను ఎంతో గౌరవిస్తారు. సినిమాను ఎలా నిర్మించాలో వాళ్లకు తెలుసు. వారిని చూసి బాలీవుడ్ నేర్చుకోవాలి. టాలీవుడ్ వాళ్లతో కలిసి వర్క్ చేయడం నాకు నచ్చింది. నేను సౌత్ వాళ్లతో మరో సినిమా చేయాలనుకుంటున్నా. ఇక్కడే స్థిరపడాలని కూడా అనిపిస్తోంది. గతంలో దర్శకుడు సినిమా కథను వివరిస్తే బాలీవుడ్ నిర్మాతలు దానికి ఓకే చెప్పేవారు. డైరెక్టర్లు చెప్పినట్లు నిర్మించేవాళ్లు. తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇండస్ట్రీ కమర్షియల్‌గా మారింది. దీంతో ప్రజలు బాలీవుడ్ సినిమాలపై ఆసక్తి కోల్పోయారు" అని చెప్పారు.

ప్రస్తుతం సన్నీదేవోల్ 'జాట్' లో నటిస్తున్నారు. సయామీ ఖేర్, రెజీనా కథానాయికలు. రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. తాజాగా దీని ట్రైలర్ విడుదల చేయగా అది ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఏప్రిల్ 10న ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published and owned by ---------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com